సత్వర చికిత్స కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, చెంచుపేటలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన జిల్లా సత్వర చికిత్స కేంద్రంను తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ బుధ వారం ప్రారంభించారు. వైఎస్సార్ ప్రభుత్వం పేదలకు ఎంతో అండ దండలుగా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఏన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించిందన్నారు. కార్యక్ర మంలో వైద్యులు,అధికారులు, పార్టీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచమంతా ఏఐ మయం

విశాలాంధ్ర-గుంటూరు : భవిష్యత్‌లో ప్రపంచ మంతా ఏఐ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్) మయం కానుందని యూఎస్ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ మెకానికల్ అండ్ ఏరో స్పేస్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ డీన్ ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీల సంయుక్త ఆధ్వర్యంలో 'ద ఫ్యూచర్ ఆఫ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇంజినీరింగ్ ఎట్ అరిజోనా స్టేట్ యూనివర్సిటీ' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏఐ, మెషిన్ లెర్నింగ్ స్కిల్స్ ఉంటేనే సంస్థలు అభ్యర్థుల వైపు చూసే పరిస్థితి నెలకొందన్నారు. సమీప భవిష్యత్‌లో ప్రపంచమంతా ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అండ్ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌ఫర్ రిక్రూట్‌మెంట్ అసోసియేట్ డైరక్టర్ చెస్టెర్ హెండర్సన్, యూఎస్ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ రెప్రెజెంట్ రోషన్ లాలన్, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ దూళిపాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు నియోజక వర్గంలో చేబ్రోలు, పెదకాకాని ప్రాంతాలలో అక్రమంగా గ్రావెల్ తవ్వివేల కోట్ల రూ. దోపిడీ చేసిన వ్యక్తి ధూళిపాళ్ల అని పొన్నూరు వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్ల నుంచి అక్రమ సంపాదనకు రుచి మరిగిన ధూళిపాళ్ల వైసీపీని విమర్శించటం హాస్యాస్పదమన్నారు. తన పేరుపై సెంటు భూమి ఉన్నట్లు నిరూపించాలని ధూళిపాళ్లకు సవాల్ విసిరారు.

బావిలోకి దూసుకెళ్లిన ఆటో

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రూరల్ పరిధిలో ఆటో బావిలోకి దూసుకెళ్లిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన జరిగింది. మంగళగిరి రూరల్ సీఐ వెంకట్రావు, ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం విజయవాడ వైపు నుంచి ఎండు మిర్చి లోడుతో వస్తున్న, ఆటో మంగళగిరి నగర సమీపం వడ్డెర పాలెం అండర్ పాస్ సమీపంలో రహదారి పక్కనే కూరగాయలు విక్రయిస్తున్న ఆత్మకూరుకు చెందిన జొన్నకూటి దుర్గ ప్రసాద్(33)ను వేగంగా ఢీకొట్టి సమీపంలోని బావిలోకి దూసుకువెళ్లింది. ఆటో ఢీకొన్న దాటికి దుర్గాప్రసాద్ ఎగిరి కొద్దిదూరంలో పడిపోయాడు. తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అప్పటికే ఆత్మకూరు వడ్డెరపాలంకు చెందిన ఆటోడ్రైవర్ పల్లపు ఏడుకొండలు(47) అప్పటికే మృతి చెందటం జరిగింది. బావిలో ఆటో మునిగిపోవడం వలన ఎండుమిర్చి బస్తాలు పూర్తిగా తడిసిపోయాయి. సీఐ ఆదేశాల మేరకు ఎస్సై క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండవ విడత జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి పురపాలక సంఘం కమిష నర్ బండి శేషన్న అన్నారు. స్థానిక 35వ వార్డు పరిధిలోని గంగానమ్మ పేట చుండూరు వారి సత్రం నందు రెండవ విడత జగనన ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. జగనన్న ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని ప్రతి ఒక్కరూ ఆ పథకాల వలన మేలు పొందారన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.కారుమూరు హెలెన్ నిర్మల, డా.వట్టిప్రోలు మౌనిక కుమార్, డా.లక్ష్మీసౌమ్య, డా.హృషికేష్ పాండే పాల్గొన్నారు. జనరల్ ఓపి 162, గైనకాలజీ ఓపి 30, ఆప్తోమెట్రీషియన్ ఓపి 38, ఆర్థోపెడిక్ ఓపి 35మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తర ణాధికారి అందె బాలచంద్రమౌళి, శ్రీకంఠ ఉమాకాంత్, వినోద్‌బాబు, బందారు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి గంటా నరహరి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగరం లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తిరుప తికి చెందిన గంటా నరహరి జనసేనలో చేరారు. బుధవారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా వేసి నరహరిని సాదరంగా ఆహ్వానించారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు జిల్లా, తాడికొండ (మం), రావెల గ్రామ కాపురస్తులు, తాళ్ళ సీతారామాంజనేయ రెడ్డి గారి కుమారుడు ఉల్లిరెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పల్నాడు జిల్లా యడ్లపాడు గ్రామ & (మం) సర్వే నెం.320, 424ఎ2, 424బి2 లలో య.2-61సెంట్ల భూమి యడ్లపాడు గ్రామ కాపురస్తులు ముత్తవరపు అనంతయ్యగారి కుమారుడు వెంకట్రావు గారికి సంక్రమించి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తముతో అనుభవించుచూ ప్రభుత్వం వారి వద్ద నుండి పట్టాదారు పాసుపుస్తకం వగైరాలు పొందిన భూమిని అమ్ముటకు బహిరంగ పరచగా నాక్లయింటు కొనుగోలుచేయుటకు సిద్ధపడి యున్నారు. కావున సదరు భూమిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన తేది నుండి 7రోజుల లోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు, గడువులోగా సదరు భూమికి సంబంధించి ఎటువంటి అభ్యంతరములు/క్లెయిములు రాని యెడల సదరు భూమిని నిష్కేదిత ఆస్తిగా భావించి నాక్లయింటు సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరని, తదుపరి వచ్చు ఎట్టి క్లెయిములు అంగీకరించబడవు.

కె.ఎ. విల్సన్, అడ్వకేట్,
3/10 బ్రాడీపేట, గుంటూరు, సెల్: 9440752001

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన కర్ణాటక రాష్ట్రం,దావణగెరె జిల్లా, చెన్నగిరి తాలూకా, త్యావటిగి, హాస్పటల్ రోడ్ కాపురస్తులు రెడ్డి సూర్య భగవాన్లు గారి కుమారుడు ఆది నారాయణ మూర్తి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు పేరిటనున్న, పశ్చిమగోదావరి డి., తణుకు సబ్.డి., ఉండ్రాజవరం (మం&గ్రామ) రి.స.నెం.130/1లో య.0-13 సెంట్లు, రి.స.నెం.130/6ఎలో య.0-40 సెంట్లు & రి.స.నెం.131/2 లో య.0-53 1/2 సెంట్లు మొత్తం ఏకఖండంగా ఉన్న య1-07 సెంట్లు స్థలములో షాటు నెం.30కు చ.గ.130.55 షాటు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం:1507/2016, ది:19-03-2016న యస్.ఆర్.ఓ.తణుకులో రిజిష్టరు కాబడిన దస్తావేజు మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకోని ది:01-03-2024న నగరంపాలెంలోని తన బంధువులు ఇంటికి వెళ్ళి పని ముగిసిన తరువాత మరలా ఊరికి వెళ్ళు క్రమంలో చూసుకొనగా కనిపించ లేదు. ఆ చుట్టు ప్రక్కల ఎంత విచారించినను దొరికియుండలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైన దొరికినయెడల నాకు గాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు గాక సదరు దస్తావేజును దుర్వినియోగ పరచిన యెడల నాక్లయింటు తీసుకోను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

షేక్ జియా ఉల్ హుక్, అడ్వకేటు,
గుంటూరు,సెల్: 99590 60993

ఇండియా కూటమిని ప్రజలు ఆదరించాలి

- బీజేపీవి బ్లాక్ మెయిల్ రాజకీయాలు
- ఎన్నికల్లో లబ్ధి కోసమే సీఏఏ నోటిఫికేషన్
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వామపక్షాలు, కాంగ్రెస్ కూటమితోనే ప్రజలకు మేలు జరుగుతుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు ప్రజలకు ద్రోహం చేసిన బీజేపీని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన టీడీపీ, వైసీపీలను కాకుండ ప్రత్యామ్నాయంగా ఉన్న ఇండియా కూటమిని ప్రజలు ఆదరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. గుంటూరు జిల్లా సీపీఐ జనరల్ బాడీ సమావేశం స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య వక్తగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ అధికారాన్ని అడ్డుపెట్టు కొని దేశంలోని అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారన్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను, పార్టీలకు దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మూడోసారి అధికారం చేపట్టడానికి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలను బెదిరించి తమ కూటమిలో చేర్చుకొని మరలా అధికారం లోకి రావటానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ మరలా అధికారంలోకి వస్తే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండదన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం పౌరసత్వ సవరణ చట్టంను అమలు చేయటానికి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి రూ.6500 కోట్లు వెళ్ళాయని వాటి లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని కాపాడేందుకే ఎన్నికల బాండ్ల వివరాల లెక్కలు చెప్పటానికి ఎస్‌బీఐ జూన్ నెల వరకు గడువు కోరిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ తోసిపుచ్చటం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేయటమే అన్నారు. వెంటనే ఎన్నికల బాండ్ల వ్యవహారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి 2014 వరకు మనదేశ అప్పు రూ.55 లక్షల కోట్లు అయితే మోడీ ప్రదాని అయిన 2014 నుంచి ఈ పదేళ్ళ కాలంలో ఏకంగా మన దేశ అప్పు రూ.156 లక్షల కోట్లకు చేరిందన్నారు. మరో వైపు రూపాయి విలువ రోజు రోజుకు పతనమైపోతుందన్నారు. మనం అభివృద్ధి చెందామని ప్రదాని మాట్లాడతారని, దేనిలో అభివృద్ధి చెందామో చెప్పమంటే ప్రధాని వద్ద సమాధానం ఉండదన్నారు. దేశంలో పేదరికం నానాటికి పెరిగి పెరిగిపోతుందన్నారు. మరో వైపు ఏపీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులమయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో సజ్జలరామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బా రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి, మిధున్‌రెడ్డి ఐదుగురు వ్యక్తులు పాలన చేస్తున్నారని విమర్శించారు. ప్రధానిమోడీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మాజీముఖ్యమంత్రి కేసీఆర్‌లు నియంత పాలనతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఇలాంటి వారికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు.

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు అకాశాన్నంటాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా బీజేపీ ద్రోహం చేసిందన్నారు. దేశ ఆదాయానికి పట్టుకొమ్ములుగా ఉన్న కీలకమైన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రామమందిరం నిర్మాణం పేరుతో మతో న్మాదాన్ని రెచ్చగొడుతూ మత రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని లౌకిక విలువ లకు తిలోదకాలు ఇస్తుందన్నారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ఎన్నికల హామీ ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నిం చారు. రాష్ట్రాన్ని నిలువుగా ముంచిన బీజేపీకి వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఎందుకు మద్దతిస్తున్నాయో ప్రజలకు చెప్పాలన్నారు. 32 మంది బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్ర మను ప్రవేటీకరిస్తు న్నందుకా...? రైల్వేజోన్ ఇచ్చిన ందుకా...? కడప స్టీల్ ప్లాంట్ ఇచ్చినందుకా..? సమాధానం చెప్పాలన్నారు. సైద్ధాంతిక నిబద్ధతతో పనిచేసే పార్టీ సీపీఐ అని, రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని, ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం యొక్క లౌకిక తత్వానికి తూట్లు పొడిచే విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించడానికి ప్రజాస్వామ్యవాదులందరూ ఒక తాటి పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇండియా కూటమి రోజురోజుకి బలపడుతోందన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్య దర్శి కోట మాల్యాద్రి సమావేశంలో వక్తలకు స్వాగతం పలికారు. ముందుగా ప్రజా నాట్య మండలి వారు ఆలపించిన గేయాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు చిన్ని తిరుపతయ్య, చెరుకుమల్లి సింగా, వెలూగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ వారోత్సవాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) నందు ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ వారోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి 22వ తేదీ వరకు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు జరుగు తాయని ఏపీ జీఈఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. చాంద్‌బాషా మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఉన్న అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసు నిబంధనలకు సంబంధించిన వాటిని మాత్రమే అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వారోత్సవాల్లో వచ్చిన ప్రతి గ్రీవెన్స్‌ను పరిష్కరించుటకు నలుగురు నిపుణులతో కమిటీ వేసి పరిష్కారం చేస్తామని, సంబంధిత శాఖాధికారుల వద్దకు తీసుకెళ్ళి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, సాయి అభిజిత్, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నూరి ఫాతిమా కొవ్వొతుల ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం సాయంత్రం స్థానిక హిందూ కళాశాల సెంటర్ కూడలిలో తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి నూరి ఫాతిమా ఆధ్వర్యంలో కొవ్వొతుల ర్యాలీ చేపట్టారు. జగనన్న నా సొంతింటి కల నెరవేర్చాడని చెప్పిన నేరానికి గీతాంజలి అనే పేదింటి మహిళను టీడీపీ, జనసేన నాయకులు పొట్టన పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సోషల్ మీడి యాలో తనపై వస్తున్న ట్రోలింగ్‌తో మనస్తాపం చెంది గీతాంజలి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.గీతాంజలి మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ శాఖను కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే కిలారి రోశయ్య, జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఈస్ట్ అసెంబ్లీ పరిశీలకులు మిట్టపల్లి రమేష్, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, మేరీ, విశాలాక్షి, ఉషా పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల చెక్కును అందజేత : డాక్టర్ రసూల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రికి ట్రెడ్ మిల్ కొనుగోలు చేసేందుకు రూ.2.50 లక్షల చెక్‌ను కేర్ డెంటల్ కళాశాల చైర్మన్ డాక్టర్ రసూల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌కు బుధవారం అందజేశారు. గుండె విభాగానికి అవసరమైన ఈ పరికరాన్ని ఆసుపత్రికి ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో అందచేసినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చేస్తున్న సేవలకు గాను రోగుల అవసరార్థం అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ట్రెడ్ మిల్ పరికరం మూడున్నర లక్షల వ్యయంతో కూడుకున్నదని, అందులో రెండున్నర లక్షలు డాక్టర్ రసూల్ చెక్ అందించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా మిగతా లక్ష రూ.కార్డియా విభాగం హెచ్‌ఓడి డాక్టర్ శ్రీకాంత్ అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : విద్య, వైద్యం, ఉపాధి అనేవి జనసేన పార్టీకి అత్యంత ప్రధానమైనవి సామాన్యులకు నిత్యం అవసరమయ్యే ఈ మూడు అంశాలను అధికారంలో ఉన్న పార్టీ గాలికి వదిలేసింది ఎలాంటి అధికారం లేకపోయినా పార్టీ కార్యకర్తలకు భరోసా ఇస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన జనసైనికులు వీర మహిళలకు భరోసా ఇచ్చేలా ప్రపంచంలోనే ఎవ్వరు తీసుకురాని విధంగా పార్టీ కార్యకర్తల కోసం తీసుకొచ్చిన గొప్ప పథకం క్రియాశీలక కార్యకర్తల బీమా పథకం అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో వేరువేరు ప్రమాదాలలో 62 మంది క్రియాశీలక సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలకు బుధవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.3.10 కోట్ల విలువైన బీమా చెక్కులను అందించారు. రాబోయే జనసేన, తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో విద్యా, వైద్యానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు ఉంటాయని చెప్పారు. విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్ సాధ్యమని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. బుధవారం మంగళగిరి రత్నాల చెరువులో రెండవ రోజు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్, కలలకు రెక్కలు పథకాలను వివరించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నారా లోకేష్‌కే తమ ఓటు అని అందరు చెబుతుంటే ఆనందగా ఉందన్నారు. నారా లోకేష్ గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ సొంత బిడ్డలా నియోజకవర్గాన్ని చూసుకుంటున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు జలధార వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్యరథాలు, ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బళ్లు, చేనేతలకు రాట్నాలు, స్వర్ణకారులకు పనిముట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పాదచారులు సేదదీరేందుకు సిమెంటు బల్లలు ఇలాంటి 27 సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుడిని పరామర్శించిన ముప్పాళ్ల

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అగ్రిగోల్డ్ బాధితుడు చుండూరు సుధాకర్‌ను అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సున్నిత మనస్తత్వం కలిగిన మంచి మనిషి, వెనిగండ్ల గ్రామ నివాసి చుండూరు సుధాకర్ అగ్రిగోల్డ్ కంపెనీలో సొంతగా రూ.3 లక్షలు, కొంతమంది కస్టమర్స్ చేత సుమారు రూ.10 లక్షలు కట్టించాడన్నారు. సుధాకర్‌కి భార్య అరుణ, కాళీవరప్రసాద్, శ్రవంత్ అనే ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణకే సతమతమవుతున్న సుధాకర్ అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఇంటికి వచ్చి, రోడ్ మీద ఎదురైనప్పుడు మా డబ్బులు ఎప్పుడు వస్తాయి, ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించినప్పుడల్లా దిగులుతో కృంగిపోతుంటాడని భార్య, పిల్లలు కన్నీటి పర్యంతులయ్యారు. ఈ క్రమంలో ఈ నెల 7వ తేదీ ఉదయం ఎలుకల మందు తాగాడు. తాగిన విషయం తెలుసుకుని మంగళగిరిలో ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించగా వారు తాగిన మందు కక్కించి, మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించగా, ప్రాణాల్ని కాపాడుకునే పరిస్థితి కనిపించ డంలేదని భార్యాపిల్లలు దిగులుతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తక్షణం రూ.2 వేల కోట్లు కేటాయించి బాధితులకు డిపాజిట్లు చెల్లించకపోతే సుధాకర్ లాంటి మరికొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ముప్పాళ్ల హెచ్చరించారు. సుధాకర్‌ను పరామర్శించిన వారిలో అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టిన్, సీపీఐ నాయకులు బీవీ రెడ్డి, సొలస వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా టీడీపీ : డా. పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 'విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన లబ్ధిని అందించేందుకు నేను కృషి చేస్తాను. దివ్యాంగులకు విభిన్న ప్రతిభావంతులు అని నామకరణం చేసిన చంద్రబాబుకి మీపై ఎనలేని అభిమానం ఉంది కాబట్టే ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి మరీ మీ అభివృద్ధికి రాచబాట వేశారు.' అని టీడీపీ నాయకులు డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విభిన్న ప్రతిభావంతుల ఆత్మీయ సమావేశానికి పెమ్మసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లు లేని విభిన్న ప్రతిభావంతులకు నివాసాలు కల్పించాలని అడిగారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పూదోట సునీల్, వెలుగు శివ ప్రసాద్, గొల్లసుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కోసం ఈవీఎం, వీవీప్యాట్లు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ఏడు శాసన సభ, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధు లకు కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీప్యాట్ల పై అవగాహన కల్పించే నిమిత్తం ఒక్కో నియోజకవర్గానికి 18 కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీప్యాట్ల చొప్పున బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయ ఈవియం గోడౌన్ నుండి రిటర్నింగ్ అధికారులకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి, డీఆర్ఓ పెద్ది రోజా, ఆర్డిఓ శ్రీఖర్‌లతో కలసి పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు పంపిణీ చేసిన కంట్రోల్ యూనిట్లు, ఈవియం లు, వీవీప్యాట్లు నియోజకవర్గాల్లో అవగాహన కోసం మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఓటింగ్ యంత్రాలను ప్రత్యేకంగా భద్రపరచడం జరుగుతుందని తెలుపుతూ, వీటిని ఓటింగ్ కోసం వినియోగించడం జరగదని తెలిపారు.

గుంటూరు పార్లమెంట్ పరిధిలో కాపులకు సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పార్లమెంట్ పరిధిలో కాపులకు సీట్లు కేటాయించకపోతే టీడీపీ, జనసేన, బీజేపీకి కాపు ఓటు బ్యాంకు ద్వారానే సమాధానం చెబుతామని కాపు సంఘ నాయకులు హెచ్చరించారు. బుధవారం అరండల్ పేటలోని ఓ హోటల్‌లో కాపు సంఘ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. కాపు నాడు రాష్ట్ర అధ్యక్షులు సంకటి లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ పరిధిలో రెండు లక్షల డెభై వేల పై చిలుకు ఓటు బ్యాంకు కలిగివున్న కాపులకు గుంటూరు పార్లమెంట్ పరిధిలో సీటును కేటాయించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు కేవలం కాపులను ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సైతం కాపులకు ప్రాధాన్యత కల్పిస్తుందని, కానీ సంకీర్ణ పార్టీలు కాపులను ఎందుకు చిన్నచూపు చూస్తున్నాయని మండిపడ్డారు.కాపులకు గుంటూరు పార్లమెంట్‌లో ఒక సీటు కేటాయించకపోతే కాపు ఓటు బ్యాంకు ద్వారానే బుద్ధిచెబుతామన్నారు. కాపులను చిన్నచూపు చుసిన రాజకీయ పార్టీలు కనుమరుగైపోతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎర్రగోపు నాగేశ్వరరావు, బొక్కిసం శివరామ్, మిరి యాల వెంకట్రావు, పగడాల సీతారా మయ్య, రాగం సదాశివరావు, ఏనుగుల రమణ, సారోతు శ్రీనివాసరావు, కొప్పరాజు మారుతి కిషోర్, నిశంకరరావు అమర్నాథ్, లక్ష్మిశెట్టి నాని, మేకల బాబురావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో సన్నద్ధత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కమీషనర్ కీర్తి చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయటానికి అవసరమైన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, సెక్టార్ అధికారులను నియమించి శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ ఏజన్సీలైన అదాయపన్ను శాఖ, రాష్ట్ర పన్నులశాఖ, సెబ్, పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్, ఆడిట్ శాఖల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించటం జరిగిందన్నారు. నిర్దేశిత సమయంలో పరిష్కరించి ఓటర్ల జాబితాలో అప్డేట్ చేయటం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛయుత వాతవారణంలో సజావుగా కొనసాగేలా జిల్లా యంత్రాంగానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారమందిచాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ఆర్డీవో పి శ్రీకర్ పాల్గొన్నారు.

గత పాలకులు అన్నదాన సత్రాన్ని దోచుకున్నారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పది మందికి అన్నం పెట్టే అన్నదాన సత్రాన్ని గత పాలకులు దోచుకున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి విడదల రజిని ఆరోపించారు. బుధవారం అమరావతిరోడ్డులో రూ.1.05 కోట్ల నిధులతో నూతనంగా చేపట్టిన అన్నదాన సత్రం భవన నిర్మాణానికి మంత్రి విడదల రజిని శంఖు స్థాపన చేశారు. గత పాలకులు అన్నదాన సత్రాన్ని ఆదాయ వనరులుగా చూశారే తప్పా మంచి చేద్దామని ఏనాడు ఆలోచించలేదని తెలిపారు. పేదలకు అన్నం పెట్టే అన్నదాన సత్రం సొమ్మును కాజేశారని ఆరోపించారు. గత నాలుగేళ్ళ కాలంలో గుంటూరు పట్టణంలో ఏకంగా రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. నగరంలో ఎప్పటి నుంచో నిర్మాణానికి నోచుకోని రోడ్లను తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తోందన్నారు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ మంచి చేసే ప్రభుత్వాలకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగల వలి హేమలతా రెడ్డి, గోపీ శ్రీనివాస గౌడ్, బోడపాటి ఉషారాణి కిషోర్, ఆయా డివిజన్ల అధ్యక్షులు, అన్నదాన సంత్రం చైర్మన్ పోకల వసంత్‌కుమార్, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, పాల్గొన్నారు.

అధికారాన్ని బాధ్యతగా స్వీకరించి పని చేస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అధికారాన్ని బాధ్యతగా భావించి పని చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళి నగర్ సాయిబాబా రోడ్డు ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవరాం సచివాలయాల కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఇప్పటివరక ఎంత బాధ్యతతో ప్రజల కోసం పని చేశామో అంతే బాధ్యతతో ఇకపై కూడా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలతో మమేకం అయితేనే వారి సమస్యలు తెలుస్తాయని, ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చడంలో సచివాలయాల కన్వీనర్లే కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. గత ఎన్నికలకు మించిన గొప్ప విజయాన్ని ఈసారి పశ్చిమ నియోజకవర్గంలో చూడబోతున్నారని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల సమరంలో ప్రతి ఒక్క సచివాలయ కన్వీనర్ ఒక సైనికుడిలా పని చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నేటి కార్యకర్తలే రేపటి నాయకులని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి రామాంజనే యులు (లాలుపురం రాము) మాట్లాడుతూ పార్టీ గెలుపులో సచివాలయాల కన్వీనర్లదే కీలకపాత్ర అని చెప్పారు. గుంటూరు నగర పాలక సంస్థ డెప్యూటీ మేయర్ డైమండ్ బాబు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమలో విడదల రజిని గెలిస్తే.. నియోజకవర్గంలోని పేదలంతా గెలిచినట్లేనని పేర్కొన్నారు. వెస్ట్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఐదేళ్లలో యువతకు ఏ ఉద్యోగాలు ఇచ్చారో జగన్ చెప్పాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : గత ఐదేళ్ల కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతకు ఏమి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మ సాని చంద్రశేఖర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సీఎం అవడానికి గల ఆవశ్యక తను వివరిస్తూ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 'మై ఫస్ట్ ఓటు టూ సీబీఎన్-' ఈవెంట్ కార్య క్రమం బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఎదుట గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. యువత భవిష్యత్తు బాగుండా లంటే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువత ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలుగు యువత గుంటూరు పార్లమెంటు అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి ఓటు వేసే యువత సుమారు 46 లక్షల మంది ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే పార్టీని ఎన్నుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాతూరు నాగభూషణం, బొర్రా అరవింద్, రాయపూడి కిరణ్, మహమ్మద్ షఫీ, అమరా సుబ్బారావు, కంభపాటి శిరీష పాల్గొన్నారు.

ధూళిపాళ్లను విమర్శించే స్థాయి అంబటిది కాదు

విశాలాంధ్ర-పొన్నూరు: మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను విమర్శించే స్థాయి అంబటి మురళీ కృష్ణది కాదని పొన్నూరు తెదేపా శ్రేణులు ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వై వి సుబ్బారెడ్డి సమన్వయకర్తలనే నియమించామని అభ్యర్థులను కాదని అన్నారని నువ్వు అభ్యర్థిగా ఖరారు కాలేదని గుర్తు చేశారు. కొత్తగా వచ్చి అజ్ఞానంగా మాట్లాడుతుంటే జాలి వేస్తుందని వారు ఎద్దేవా చేశారు.

సవరణ ప్రకటన

ది.12-03-2024న ది డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్టణం వారి కోర్టు ఫైలు OA No:465/2021 ప్రకటనలో వాయిదా తేది.26-03-2024 కు బదులు ది.28-03-2024గా మార్చి పాఠకులు చదువుకొనగలరు.

CHANGE OF NAME

I, ALAPATI KALYANA CHAKRAVARTHY (Old Name), S/o. ALAPATI RAM MOHAN RAO, Resident of Flat No.102, Bhavani Heights, Bhavani Nagar 1st Line, Inner Ring Road, Phase-2, Gorantla, Guntur, Guntur District - 522034. I have changed my name as ALAPATI KALYAN CHAKRAVARTHI (New Name) S/o. ALAPATI RAM MOHAN RAO, Hereafter my name is known as ALAPATI KALYAN CHAKRAVARTHI (New Name) S/o. ALAPATI RAM MOHAN RAO.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

బ్రహ్మనాయుడి అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు

విశాలాంధ్ర - వినుకొండ : ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అహంకారానికి ప్రజలే రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరస రావుపేట రోడ్ లోని గంగినేని కళ్యాణ మండపంలో బుధ వారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డబ్బు ఉంటే ఏమైనా చేయవచ్చు, డబ్బుతో అన్ని కొనవచ్చు అనే అహంకారంతో వ్యవహరి స్తున్న తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన వేల్పూర్‌లో బ్రహ్మనాయుడు కి సొంత గ్రామంలో ప్రజాదరణ లేదని తెలిపారు. గడచిన ఐదేళ్లు తాను ఎంపీగా ఎవరిని విమర్శించలేదని, పల్నాడు అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మాణానికి వైల్డ్ అనిమల్, టైగర్ ఫారెస్ట్ అనుమతులకు సిఫాస్ చేశారో, ఎన్నింటికి అనుమతులు వచ్చాయో ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. మైకులు పట్టుకుని తొడలు కొట్టడం, మీసాలు మెలివేయటం సంస్కృతి కాదని, పల్నాడు అభివృద్ధి ధ్యేయంగా తాము పని చేస్తామని

తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు లాగా హైవేల పక్కన భూములు కొనుక్కోవడం, కాలేజీ నిర్మాణాలకు మా భూమి తీసుకోమని ల్యాండ్ అక్రిజేషన్ లాంటివి చేసి లబ్ది పొందలేదన్నారు. వినుకొండకు టీడీపీ హయాంలో శాశ్వత త్రాగునీటి పథకానికి 161 కోట్లు నిధులు తెస్తే పనులు పూర్తి చేయలేని అస మర్థుడు ఎమ్మెల్యే అని అన్నారు. చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తెలియపరచి ప్రజల్లో చైతన్యాన్ని నింపి రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించేందుకు టిడిపి జనసేన బిజెపి శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున రావు నియోజకవర్గ, రాష్ట్ర జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు, నియోజక వర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్,చైర్మన్ లగడపాటి వెంకటరావు రాష్ట్ర కార్యదర్శి వెన్న సాంబశివా, టిడిపి రాష్ట్ర నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, సేవలపురం మరియు నూజెండ్ల జడ్పీటీసీ జెడ్డా సుబ్బులు రామయ్య, పారా హైమావతి, వినుకొండ తెలుగుదేశం పార్టీ

నాయకులు తెలుగు మహిళలు మన్యం ఆదిలక్ష్మి, ముప్పిడి చౌదమ్మ, గోపాలం శివయ్య, జనసేన నాయకులు రామిశెట్టి కిషోర్ మణికంత యూసఫ్ కోళ్ల చిన్ని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

నూతనభవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కారంపూడి : మండలంలోని గాదెవారిపల్లె గ్రామం లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. గ్రామంలో నూతన ప్రాధమిక ఆరోగ్యకేంద్రం, సొసైటి గోదాము, రైతుభరోసాకేంద్రం, గ్రామ సచివాలయం, గ్రామ రహదారి ముఖద్వారాన్ని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.

మల్లెలకే సీటు కేటాయించాలి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : గుంటూరు నగరపాలక సంస్థ మేయర్‌గా వ్యవహరిస్తున్న కావటి మనోహర్ నాయుడు చిలకలూరి పేట నూతన వైసీపీ నియోజ కవర్గ సమన్వయ కర్తగా, నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం మంగళవారం ఆయన పేరును ప్రకటించింది. పార్టీలో కొంత మంది మనోహర్‌నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అర్ధరాత్రి సమయంలో మల్లెల రాజేష్‌నాయుడుకు సీటు నిరాకరించారని మోటార్‌బైక్‌ను జాతీయరహదారిపై తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. బుధ వారం మల్లెల రాజేష్‌నాయుడు మద్దతుగా పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. దీంతో మల్లెల రాజేష్, పార్టీ శ్రేణులు పోలీసుల తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, వైసీపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం ర్యాలీ తిరిగి ప్రారంభమైంది. మల్లెల రాజేష్, పార్టీ శ్రేణులు వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వరకు వెళ్లారు.

పవర్ ఫౌండేషన్ రాష్ట మహిళాధ్యక్షురాలిగా ఆదిలక్ష్మి

విశాలాంధ్ర - మాచర్ల : పవర్ ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గంజెర్ల ఆదిలక్ష్మీ నియమితులయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, న్యాయవాది జి.జయానందరావు, స్టేట్ కన్వీనర్ ఎర్రగొర్ల సాంబ శివరావు బుధవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ సమాజంలోని పేదలను గుర్తించి వారిని ఆదుకోవడంలో పవర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో జక్రయ్య, హరిత, మరియమ్మ, పోతరాజు పాల్గొన్నారు.

వాలంటరీ వ్యవస్థ నిజమైన వ్యవస్థ

విశాలాంధ్ర - నరసరావుపేట : వాలంటరీ లేని వ్యవస్థను మనం అసలు ఊహించలేమని, వాలంటరీ వ్యవస్థ నిజమైన వ్యవస్థ అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని 9వ వార్డులో బుధవారం పేదలకు ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి , సంక్షేమం మాకు రెండు కళ్ళు. వ్యక్తి కోసం వ్యవస్థను మార్చటం సరైన పద్ధతి కాదని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గుంటలు పూడ్చండి ,, ప్రాణాలను కాపాడండి

విశాలాంధ్ర - సత్తెనపల్లి : కొండమోడు పెరేచర్ల రహదారి పై పడిన తీవ్ర గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆర్డీవోలో తెలుగు యువత నాయకులు బుధ వారం విజ్ఞాపన పత్రం అందజేశారు. కొండ మోడు పేరేచర్ల రోడ్డు భారీ గుంతల వల్ల ప్రతినిత్యం యాక్సిడెంట్లు జరిగి ప్రాణా లు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి రోడ్డు వేయడంకాని, గుంతలు అయినా పూడ్చండి అని సత్తెనపల్లి ఆర్డీఓకి మెమోరాండం అందచేశారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్య క్షులు చిన్నబోయిన రాఘవ యాదవ్, వక్కంటి అజయ్ కుమార్, వలి, మక్కపాటి రవిచంద్ర పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు చేరుకున్న కేంద్ర బలగాలు

విశాలాంధ్ర - నరసరావుపేట : సార్వత్రిక ఎన్నికలు - 2024 విధులలో భాగంగా పల్నాడు జిల్లాకు విచ్చేసిన కేంద్ర భద్రతా బలగాలకు దిశా ఎస్పీ రవి శంకర్ రెడ్డి బుధవారం దిశ నిర్దేశం చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో శాంతి భద్రతల విధులకు సంబంధించి పల్నాడు జిల్లాకు విచ్చేసిన 600 మంది కేంద్ర సాయుధ బలగాలు వచ్చాయని ఎస్పీ అన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆవరణలో బిఎస్ఎఫ్ బలగాలతో పల్నాడు జిల్లాలో ఎన్నికల సమయంలో వారు నిర్వర్తించవలసిన విధులు మరియు వారికి అవసరమైన మౌలిక వసతుల గురించి ఎస్పీ చర్చించారు. మీకు కేటాయించిన కేంద్రాల వద్ద ,గ్రామాల్లో ఏవైనా అనుకోని సంఘటనలు ఎదురైతే వెంటనే మీ పైఅధికారులకు వాటిని తెలియపరచాలన్నారు. బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్స్ బరియాదేశ్ సింగ్, బన్సీధర్, ఏఆర్ డీఎస్పీ జీఎం గాంధీ, ఎస్బి సీఐ ప్రభాకర్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టుకు ఢీకొన్న కారు... వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఫిరంగిపురం : కారు చెట్టును ఢీకొని కారు డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన ఫిరంగిపురం-వేములూరిపాడు మార్గమధ్యలో గుంటూరు-కర్నూల్ రహదారిపై బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ మించిపేటకు చెందిన మహమ్మద్ రియాజ్ అహమ్మద్(46) వ్యాపార పనులు నిమిత్తం ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెం వెళ్ళి తిరిగి వచ్చే క్రమంలో గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం వచ్చే సరికి వేములూరిపాడు గ్రామ సమీపంలో రహదారి వెంట ఉన్న భారీ చెట్టును కారు బలంగా ఢీకొంది. దీంతో కారు నడుపుతున్న రియాజ్ అహమ్మద్ కారులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్సై వీరనారాయణ ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతుని భార్య రిజ్వానా కరీమున్నీసా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా విగ్రహాల ఏర్పాటు చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర - వినుకొండ: పట్టణంలో అనుమతులు లేకుండా నిబంధనలు అతిక్రమిస్తూ అక్రమం గా జాతీయ రహదారిపై విగ్రహాలు ఏర్పాటు చేస్తు న్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డు, ఎస్ఎస్ కాలనీ ఎదురు కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా అక్రమంగా మాజీ సీఎం కొనిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి అధికార పార్టీ నేతలతో ప్రారంభోత్స వానికి ముస్తాబు చేస్తున్నారు. గత నెలలో మార్కాపురం రోడ్డు చెక్పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై అధికార పార్టీ అక్రమంగా వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మాజీ మంత్రి అనిల్ యాదవ్ చేత ప్రారంభించారు. అధికారం ఉంటే అక్రమాలు కూడా సక్రమం అవుతాయి అనడానికి వినకొండ లో జరిగే అక్రమ విగ్రహాల ఏర్పాటే నిదర్శనం. నాలుగు రోజుల్లో ఎన్నికల కోడ్ రాబోతుండగా ఓట్ల కోసం అధికార పార్టీ ఇటువంటి అక్రమ పనులకు పూనుకోవటంపై పట్టణంలో సర్వత్ర చర్చ నడుస్తుంది. పట్టా పగలు జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా జరుగుతున్న విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవాలని ప్రజల కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - శావల్యాపురం : గ్రామాల సమగ్ర అభివృద్ధే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామం లో మహిళలకు రిజిస్ట్రేషన్ చేసిన జగనన్న ఇంటి పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంటి కలను నిజం చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దొరుకుతుందని అన్నారు. జన్మనిచ్చిన నా గ్రామన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యేగా గెవలవక ముందు నుండే గ్రామ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ముండ్లమూడి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ బిర్నిడి రత్నగిరి, వైఎస్ఆర్సిపి నాయకులు బొల్ల రమేష్, స్వర్ణాల వెంకట్రావు, తుమాటి కబ్బారావు, రంతు శ్రీనివాసరావు, వైసీపీనాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మంగళగిరి : స్వర్ణకారులకు ఇచ్చిన మాట ప్రకారం స్వర్ణ కారుల సంక్షేమ సంఘం వెంటనే ఏర్పాటు చేయాలని మంగళగిరి నగరంలోని షరాఫ్ బజార్లో, గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు మద్దతుగా బాపట్ల స్వర్ణకార సంఘ సభ్యులు అక్కడ స్వచ్ఛందంగా షాపులు మూసివేసి సంఘీభావంగా వచ్చి మహేష్‌ని కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు పి.కిరణ్, ధనాలకోట వాసు, విజయవాడ నవ్యాంధ్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు జింక దివ్య నారాయణ, గోలి మురళి, బంగారు ఈశ్వరరావు, రామోజు వెంకటరమణ, విజయవాడ స్వర్ణకార సంఘం నాయకులు గుంటి సుబ్బారావు, ఉన్నారు. మంగళగిరి పట్టణ స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు అవ్వారు సత్య కృపాల్ దాంగే దీక్ష చేసిన వారందరికీ నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షను విరమింపచేశారు.

తాడికొండలో కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - తాడికొండ : తెనాలి పట్టణంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ తాడికొండలో ప్రత్తిపాడు శాసనసభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గీతాంజలి మాట్లాడారని ఇది సహించలేని టీడీపీ, జనసేన నాయకులు ఆమెను కించపరిచే విధంగా పోస్టులు పెట్టడంతో మనస్థాపానికి గురై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందన్నారు. దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆమె ఇద్దరు కుమార్తెలకు రూ.10 లక్షలు చెల్లించారని అన్నారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, బెజ్జం సాయి ప్రసాద్, ఉండవల్లి నరసింహారావు, కాంట్రాక్టర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పరిపుష్టే లక్ష్యంగా జగన్ పాలన

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సమైక్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కును మండల సమైక్య సభ్యులకు ఎంపీపీ భవనం పద్మలీల, జడ్పీటీసీ కర్లపూడి రమేష్, పెదకాకాని జడ్పీటీసీ జ్యోతి, ఏపీఎం గోపి పాల్గొని 3,782 మంది లబ్ధిదారులకు రూ.7.09 కోట్ల చెక్కును అందించారు. మహిళల ఆర్థిక పరిపుష్టికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న చేయూతను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భవనం పద్మలీల అన్నారు.

14వ వార్డును పరిశీలించిన చైర్‌పర్సన్

విశాలాంధ్ర - తెనాలి : తెనాలిలో 14వ వారును బుధ వారం తెనాలి మున్సిపల్ ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. మురుగు కాలువలను పారిశుద్ధ్య కార్మి కులచేత శుభ్రం చేయిం చారు. వార్డులోని ప్రజలు తమ వంతుగా పారిశుద్ధ్యానికి కృషి చేయా లని రాధిక పిలుపునిచ్చారు. వార్డులు ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వం కూడా ఇంకా మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. పూర్వం పరిస్థితి నేటి పరిస్థితిని ప్రజలు అర్థం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల కోసం కృషి చేస్తుందని ప్రజలు కూడా తమ వంతు భవిష్య త్తులో రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. శానిటరీ వర్కర్స్ చేస్తున్న కృషిని అభినందిస్తూ మరింతగా తమపై పట్టణ ఆరోగ్యానికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో శానిటరి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తా

విశాలాంధ్ర - గుంటూరు : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజక వర్గం ఏపీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్తాఫ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన కొత్తపేట, శారదకాలనీ, ఇజ్రాయిల్‌పేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అనంతరం షేక్ అల్తాఫ్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువల్ల ప్రజలు త్రాగే నీటిలో కలుషిత నీరు కలుస్తుందని, తద్వారా ప్రజలకు అనేక రోగాలు అంటుకుంటు న్నాయని అన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. అతి త్వరలోనే జరగనున్న ఎన్నికల్లో తమ పవిత్రమైన ఓటును ఏపీఆర్ఎస్‌పై వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తూర్పు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను తరిమేయాలి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : ఈ నెల 17న చిలకలూరిపేటలో టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 17వ తేదీ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటు న్నారని, అందుకే దేశం యావత్తు ఈ సభ కోసం ఎదురుచూస్తుందని వెల్లడించారు. సీఎం జగన్ తరమివేసేందుకు ఇదే సభ ద్వారా నాయకులు దిశానిర్దేశం చేయనున్నారని వెల్లడిం చారు. ఎన్డీఏలో చేరిన తర్వాత తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఆధ్వర్యంలో జరగ బోతున్న తొలి ఉమ్మడి మేనిఫెస్టో సభ నభూతోనభవిష్యత్ అన్నట్టుగా ఉంటుందన్నారు. ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకే తెలుగుదేశం తిరిగి ఎన్డీఏలో భాగస్వామ్యమైందని అభిప్రాయ పడ్డారు. మూడు పార్టీలు కూటమిగా పోటీ చేయడం రాష్ట్రాభివృద్ధికి కొత్తబాటలు వేస్తాయ న్నారు. కేంద్ర సహకారం లేనిదే రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని... రాష్ట్ర పునర్ని ర్మాణం చేయాలంటే తెలుగుదేశం-జనసేన-బీజేపీ పార్టీలు కలవాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించారని వివరించారు. పుల్లారావుతో పాటు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయి ఏర్పాట్లపై చర్చించారు. లక్షలాదిగా ప్రజలు రానున్న సందర్భంగా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు. సభా ప్రాంగణం వద్ద ప్రారంభమైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుతో పాటు వివిధ హోదాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వినుకొండ పట్టణం నందు విస్తృస్థాయి సమావేశం బుధవారం భారీ బైక్ ర్యాలీ నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలుకి ఘన స్వాగతం పలికిన పల్నాడు జిల్లా ప్రజలు. బీజేపీతో పొత్తు కుదిరిన తర్వాత నిర్వహిస్తున్న మొదటి సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మూడు పార్టీలు సుమారు 15 లక్షల మంది జనసమీకరణకు ప్రణాళికలు రచించారు. పైగా ప్రధాని మోదీ పాల్గొంటున్న తొలి సభ చిలకలూరిపేట కావటంతో ప్రత్తిపాటి పుల్లారావుపై బాధ్యతలు పెరిగాయని లోకేష్ వ్యాఖ్యానించారు. లోకేష్‌తో భేటీ తర్వాత పుల్లారావు మీడియాలో మాట్లాడుతూ 17న జరిగే సభతోనే జగన్ రెడ్డికి మైండ్ బ్లాంక్ అవుతుందని, తర్వాత ఈ అరాచక ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో కూల్చివేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ మీటింగ్‌లో 175 నియోజకవర్గాల నుంచి మూడు పార్టీల శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనబోతున్నారని వెల్లడించారు.లక్షలాది మందితో జరిగే ఈ సభ దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభ కాబోతుందన్నారు. దేశానికి మోదీ ఒక దశ దిశ అయితే.. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసేదానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ దశ దిశ అన్నారు. ఈ బహిరంగ సభ వేదికగా దేశానికి ఒక సందేశం ఇవ్వబోతున్నారని వివరించారు. దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపడానికి, ప్రజలను కష్టాల నుంచి బయటపడటానికి, రైతులు సంతోషం, ఆడబిడ్డలు క్షేమం, యువతకు భవిష్యత్తు ఇవ్వడానికి ఈ బహిరంగ సభ దిక్సూచిలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవి ఆంజ నేయులు గారులి, ఎం. ఎల్. సి వేపాడ చిరంజీవి మరియు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున మరియు నిశ్శంకర శ్రీనివాసరావు మరియు యువ నాయకులు గోనుగుంట్ల హరీష్ మరియు తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌడేశ్వరిదేవి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - రొంపిచర్ల : మండలంలోని రొంపిచర్లలో తూర్పు బజారులో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలు తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి పేటేటి కృష్ణ శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారిని, శ్రీ కాలభైరవ స్వామి వారిని ప్రత్యే కంగా, అందంగా అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన, పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంఘం సభ్యులు, ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తొలి తెలుగు కవయిత్రి మొల్ల

విశాలాంధ్ర - సత్తెనపల్లి : సాహితీ లోకాన తొలి తెలుగు కవయిత్రిగా మొల్ల కీర్తి ప్రతిష్టలు సాధించారని, మహిళా లోకానికి అమె ఆదర్శమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో మొల్ల జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని మంత్రి అంబటి ఆవిష్కరించారు. కార్యక్ర మంలో బీసీ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అంబటి

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు మండలం సీతారాంపురం గ్రామంలో బుధవారం వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా సీఎం జగన్ పాలన కొనసాగి స్తున్నారన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ సభ్యులు కర్లపూడి రమేష్, జ్యోతి, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని శాలి వాహన నగర్‌లోని కుమ్మర కళ్యాణ మండపం లో నియోజక వర్గ శాలివానసంఘం అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ రామా యణా న్ని తెలుగులో సరళీకృతంగా తెలుగులో అనువదించిన మహిళా కవయిత్రి శ్రీ మొల్లమాంబ అన్నారు. ప్రభుత్వం కూడా ఈ సంవత్సరం నుంచి మొల్లమాంబ జయంతిని అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కుమ్మర శాలి వాహన సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు పారెళ్ల రమేష్, కాసరబాద లింగయ్య రాజవరపు రామాంజనేయులు పారేళ్ల సుబ్రమణ్యం, పారెళ్ళ లక్ష్మయ్య, పారెళ్ళ దాసయ్య చాత రాజుపల్లి నాగేశ్వరావు, పాల్గొన్నారు.

ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేసానుపల్లి సుబ్బారావు

విశాలాంధ్ర - వినుకొండ : నియోజకవర్గ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కేసాను పల్లి సుబ్బారావు బుధవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ఫ్యాన్సీ సెంటర్ లోని రాజా స్టూడియోలో అసోసి యేషన్ గౌరవ అధ్యక్షుడు కంచర్ల సుబ్బారావు అధ్వర్యంలో బుధవారం ఫోటోస్ అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గం పదవీకాలం పూర్తయిన సందర్భంగా నూతన కమిటీ ఎన్నికపై చర్చించారు. తేజ డిజిటల్ స్టూడియో అధినేత కేసానుపల్లి సుబ్బారావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకానికి కృషి చేసిన పెద్దలందరికి సుబ్బారావు కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికయిన సుబ్బారావు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రాయల శ్రీకాంత్‌ను నియమించారు. పూర్తిస్థాయి కమిటీని త్వరలో నియమిస్తామన్నారు. లెనిన్ కుమార్, మోహన్, మల్లయ్య, శ్యామ్, ఖాసిం, గోపి, శ్రీనివాసరావు, రామ్మోహనరావు,నాగేశ్వరరావు, అంజి, తులసీ రెడ్డి, సీపీ పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతిగృహంలో వైద్యశిబిరం

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నిరాశ్రయుల వసతిగృహం లో వేడి, చల్లని నీటి డిస్పెన్సరీ , ఉచిత మెగా వైద్యశిబిరాన్ని స్థానిక రైలుపేటలో మెప్మా వారి సహకారంతో ప్రముఖ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సేవా సంస్థ వారు నడుపుతున్న నిరాశ్రయుల వసతిగృహంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా చైర్మన్ దస్తగిరి సతీమణి, 11వ వార్డ్ కౌన్సిలర్ షకీల దస్తగిరి హాజరై సంస్థకు అభినందనలు తెలిపారు. అందరూ ఉచిత వైద్య సౌకర్యాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆశ్రమంలోని నిరాశ్రయులకు ప్రభుత్వ వైద్యులు కౌశిక్, హెచ్ఐవి డిపార్ట్మెంట్ కౌన్సెలర్ సురేష్, లాబ్ టెక్నిషియన్ రోజా బృందంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టౌన్ కోఆర్డినేటర్ ఖాజావలి, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శ్యామల, స్రవంతి, విజయరాణి, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, ఆశ్రమ మేనేజర్ విద్యారావ్, సంరక్షకులు ఆశా, కొండలు, పాండు రంగారావు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు న్యాయం చేసిన ఘనత చంద్రబాబుదే

విశాలాంధ్ర-శావల్యాపురం : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత చంద్రబాబుదేనని జడ్పీటీసీ పారా హైమావతి అన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు ఏగినాటి తిరుపతిరావు ఆధ్వర్యంలో మండలంలోని వేల్పూరు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఉమ్మడి మినీ మ్యాని ఫెస్టో లోని ఆరు పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. జడ్పీటీసీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదలకు తీరని అన్యాయం చేసిందని, వచ్చే ఎన్నికలలో ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు. మాజీ ఎంపీపీలు యరమాస కోటేశ్వర రావు, దొడ్డ ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జి గడిపూడి విశ్వనాథం, హనుమంతరావు, బోల్లా పేరయ్య, కృష్ణ మూర్తి, లింగా శ్రీనివాసరావు, సుబ్బారావు, శ్రీరాములు పాల్గొన్నారు.

పురవీధుల్లో కేంద్ర బలగాల కవాతు

విశాలాంధ్ర - పెదకూరపాడు : మండలంలో సీఐ మంగారావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో ప్రధాన పురవీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని సీఐ తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని సీఐ సూచించారు. ఎస్సై వెంకట్రావు, టు ఎస్ఐ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటిమిని చిత్తు చేస్తాం

విశాలాంధ్ర - శావల్యాపురం : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అండతో టీడీపీ కూటమిని చిత్తుచిత్తుగా ఓడించి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేయడానికి తమ వంతు కృషి చేస్తామని రాష్ట్ర కాపు యువసేన అధ్యక్షుడు కర్ణా శ్రీనివాస రావు అన్నారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్‌సీపీలో చేరుతున్న సంథర్భంగా బుధవారం కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి కాపు యువసేన నాయకులు వెళ్ళి ఆయనకు మద్దతు తెలిపారు. ఈ నెల 15, 16 తేదీలలో తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ముద్రగడ, ఆయన కుమారుడు పార్టీలో చేరతారని తెలియజేశారు. ముద్రగడని కలిసిన వారిలో కాపు యువసేన గౌరవ అధ్యక్షులు, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగసాయి రామ్, గోపీ నాయుడు, అడపాల శ్రీనివాసరావు, రవికుమార్ ఉన్నారు.

అడుగంటిన భూగర్భ జలాలు .. ఎండుతున్న పైర్లు

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : ప్రకృతి వైపరీత్యాలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతన్నల పరి స్థితి దయనీయంగా మారింది. భూగ ర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవ డంతో నీరు లేక పంట పొలాలు బీట్లు వారుతున్నాయి. ఎకరాకు సుమారు 20 నుంచి 30 వేలు దాకా పెట్టుబడి పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయంలో నీరు అందకపోవటంతో రైతాంగం తీవ్ర మనోవే దనకు గురి అవుతున్నారు. రబీ పంటైన చేతికొస్తుంది అన్న ఆశతో ఎదురుచూసిన రైతాంగానికి కన్నీరే మిగిలింది. మండలంలోని 75 శాతం పైగా బోర్లు బావులు నీటిమట్టాలు గణనీయంగా తగ్గాయి. చాలీ చాలని నీటితో పంట పొలాలు బీటలు వారి కళ్ళముందే ఎండిపోతుం డటంతో రైతులు కలత చెందుతున్నారు. రబీలో వేసిన పంటకు రావలసిన ఇన్పుట్ సబ్సిడీ సహితం నేటికీ కూడా రైతుల ఖాతాలలో జమ కాకపోవటం విశేషం. ప్రభుత్వ ఆర్భాటపు ప్రకటనలే తప్ప రైతాంగానికి చేసింది ఏమీ లేదని వాపోతున్నారు.